ముట్టడి కట్టడి

- సెక్రటేరియట్‌కు ముట్టడిని అడ్డుకున్న పోలీసులు
- ఎక్కడికక్కడే నిరుద్యోగులు, నాయకుల అరెస్ట్

చందంపేట(దేవరకొండ), జూలై 15 : మెగా డీఎస్సీ ప్రకటించాలని, గ్రూప్-2, 3 పోస్టుల సంఖ్యలను పెంచి వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. దాంతో జిల్లా వ్యాప్తంగా వివిధ సంఘాల నాయకులు, నిరుద్యోగులు హైదరాబాద్‌కు వెళ్తుండగా ఎక్కడికక్కడే అడ్డుకొని స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సెక్రటేరియట్ ముట్టడి నేపథ్యంలో దేవరకొండలో సోమవారం పలువురు బీఆర్‌ఎస్‌వీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.

- మిర్యాలగూడ: సచివాలయ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్‌ను టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేయగా, బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్‌ను వన్ టౌన్ పట్టణ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. నాయకులు వడ్ల శివనాయక్, రాయించు నర్సింహ, చిలకల మురళీ యాదవ్, నరేశ్, గంగాధర్, ఉపేందర్ ఉన్నారు.
- దామరచర్ల :మండలంలోని బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు వాడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట అయిన వారిలో బీఆర్ ఎస్‌వీ నాయకుడు వినోద్‌నాయక్ నిమ్మల విజయ్, దత్తూనాయక్, రామకృష్ణ, రాము తదితరులున్నారు.

దామరచర్ల : బీఆర్ఎస్, బీజేపీ నాయకులను అరెస్ట్ చేసిన వాడపల్లి పోలీసులు

దేవరకొండలో అరెస్టయిన బీఆర్ఎస్‌వీ నాయకులు

- మాడ్గులపల్లి : మండలకేంద్రంలో అరెస్ట్ అయిన వారిలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెంల శ్రీకర్, తండు లింగయ్య, ఊరి బండి శ్రీనివాస్ ఉన్నారు.
- త్రిపురారం: చలో సెక్రటేరియేట్ ముట్టడికి వెళ్తున్న బీజేవైఎం నాయకులను సోమవారం త్రిపురారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం నియోజకవర్గ కార్యదర్శి హరీశ్, నాయకులు మహేశ్, కటికం మల్లికార్జున్ పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే మమ్మల్ని ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌లో నిర్బంధించడం దారుణమని అమ్మనబోలు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి, ఎంజీ యూనివర్సిటీ నాయకులు బొడిగె భరత్ గౌడ్ అన్నారు. గత నిరుద్యోగులంతా రోడ్డెక్కి నిరసన చేస్తుంటే సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అరెస్టులు చేసి ఉద్యమాన్ని ఆపాలని చూస్తుందని అన్నారు.

మిర్యాలగూడ : బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ. షోయబ్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

మాడ్గులపల్లిలో అరెస్ట్ అయిన డీవైఎఫ్ఐ నాయకులు

త్రిపురారం: పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న బీజేవైఎం నాయకులు

తిరుమలగిరి(సాగర్)లో నిరుద్యోగులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

గోపలాయపల్లిలో సుదర్శన యాగం ప్రారంభం

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

సుదర్శన యాగ సహిత రుద్రయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, జూలై 15: మండలంలోని గోపలాయపల్లి వారిజాల వేణుగోపాల స్వామి గుట్టపై వారం రోజుల పాటు జరిగే సుదర్శన యాగ సహిత రుద్రయాగం సోమవారం ప్రారంభమైంది. హరిహర దేవస్మార్ధ పాంచరాత్ర ఆగమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాఘవ శర్మ ఆధ్వర్యంలో పూజలు వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అనువంశిక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి మౌలిక వసతులు కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

పేదల ఇండ్ల పట్టాలను తీసుకోవడం సరికాదు

- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర : తాసీల్దార్ సరోజకు వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర, జూలై 15 : మండలంలోని పోతునూర్ గ్రామంలోని సర్వే నంబర్ 290లో గల ప్రభుత్వ భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు కేటాయిస్తే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పట్టాలను తిరిగి తీసుకోవడం సరికాదని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. పోతునూర్ గ్రామంలో ఇళ్ల పట్టాలు పొందిన లబ్ధిదారులతో కలిసి సోమవారం తాసీల్దార్ సరోజకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అధికారులు రాజకీయ ఒత్తిడికి తలొగ్గి ఇచ్చిన పట్టాలకు ప్లాట్ నంబర్స్ ఇస్తామని చెప్పి లబ్ధిదారుల నుంచి పట్టాలను తిరిగి తీసుకొని సాకులు చెబుతూ లబ్ధిదారులను ఇబ్బందులు పెడితే ఊరుకోమన్నారు. బీఆర్ఎస్ బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడూ అండగా ఉం టుందని తెలిపారు. లబ్ధిదారులు కార్యాలయంలో అధికారుల వద్దకు వెళ్తే కాంగ్రెస్ నాయకుల దగ్గరకి వెళ్తేనే మీకు పని చేసి పెడుతాం అని బెదిరించడం దురదృష్ట కరమన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు జటవత్ రవినాయక్, యూత్ అధ్యక్షుడు మెండె సైదులు యాదవ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నిడమనూరు/ పెద్దవూరు : మండలంలోని మార్లగడ్డక్యాంప్ గ్రామానికి మాజీ ఉప సర్పంచ్ గొడిత శ్రీనివాస్, పెద్దవూర మండలం పోట్టివాని కుంట తండాకు చెందిన ముడావత్ శివాజీ ఇటీవల మృతి చెందారు. వారికి బీఆర్ఎస్ క్రియశీల సభ్యత్వం ఉండటంతో మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్, నాయకులు బొల్లం రవి, నల్లబోతు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ విజయ్, శ్రీనివాసరావు, జొన్నలగడ్డ వెంకట్‌రెడ్డి, బూడిద గొవింద్, కూరాకుల వెంకటేశ్వర్లు, వంశీరెడ్డి, నవీన్ తదితరులున్నారు. పెద్దవూరు లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జటావత్ రవినాయక్, యూత్ అధ్యక్షుడు మెండె సైదులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవినాయక్, దస్రూనాయక్, శశిధర్‌రెడ్డి, నక్క ముత్యాలు పాల్గొన్నారు.

'మొక్కలు నాటి పరిరక్షించుకోవాలి '

చందంపేట: మొక్కలు నాటుతున్న ఎస్ఐ,పీఏసీఎస్ చైర్మన్

చందంపేట, జూలై 15 : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పరిరక్షించుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ జాలె నర్సింహారెడ్డి, చందంపేట ఎస్ఐ సతీశ్ కోరారు. పార్వతీపుత్ర హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చందంపేట జడ్పీ ఉన్నత పాఠశాల వన మహోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవ స్థాపక అధ్యక్షుడు వంగాల హరీశ్‌చారి, మాజీ ఎంపీపీ పార్వతీచందునాయక్, మాజీ ఎంపీటీసీ మల్లయ్య, ఫౌండేషన్ సభ్యులు జనార్దన్, రామకృష్ణ, యుగేందర్, ఆంజనేయులు, విశ్వనాథం, ఇర్ఫాన్, నరేశ్, భాస్కర్, సతీశ్ తదితరు లున్నారు.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంచేందుకే చెస్ పోటీలు

- నాగం ఫౌండేషన్ చైర్మన్ వర్షిత్‌రెడ్డి

వర్షిత్ కుమార్‌కు ప్రశంసా పత్రం అందజేస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

రామగిరి, జూలై 15: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు చెస్‌పోటీలు నిర్వహించడం అభినందనీయమని నాగం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. నల్లగొండలోని నీలగిరి జూనియర్ కళాశాలలో నాగం ఫౌండేషన్, బీసీ కుల సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చెస్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. పోటీల్లో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన 120 విద్యార్థులు హాజరయ్యారు. పోటీల్లో నల్లగొండ పట్టణంలోని డాన్ స్కూల్ విద్యార్థి నీలకంఠం వర్షిత్ కుమార్‌కు గోల్డ్ మెడల్ లభించింది. విజేతలకు నాగం వర్షిత్ రెడ్డి మెడల్స్, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెల్లో పీర్ల ఊరేగింపు

కట్టంగూర్‌లో పీర్ల ఊరేగింపు

కట్టంగూర్, జూలై 15 : మొహర్రం పండుగను పురస్కరించుకొని మండలంలోని మునుకుంట్ల, బొల్లెపల్లి, అయిటిపాముల, నారెగూడెం, కురుమర్తి, పామనుగుండ్ల, పరడ గ్రామంలో పీర్ల చావిడిలో కొలువు దీరిన పీర్లను సోమవారం ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ ప్రజలు పీర్లకు ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో పీర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యా రంగాన్ని పరిరక్షించుకోవాలి: ఎస్ఎఫ్ఐ


నకిరేకల్ : మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

నకిరేకల్, జూలై 15: మతోన్మాదాన్ని వ్యతిరేకించి విద్యారంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు సోమవారం నకిరేకల్‌లో ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శాస్త్రీయ విద్య విధానాన్ని వక్రీకరిస్తూ విద్యార్థులకు పురాణాలు వల్లించి వారి మెదడును మొద్దు గార్చే విధంగా అవలంబిస్తుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్ అధ్యక్షతన సమావేశంలో నాయకులు కావ్య, లక్ష్మణ్, సైదా, రమేశ్, వెంకటేశ్, జగన్, జగదీశ్, వీరన్న, సంపత్, నవదీప్, చందు, నవీన్, భాను పాల్గొన్నారు.

వెంకట్ కుటుంబానికి గుత్తా అమిత్‌రెడ్డి ఆర్థిక సాయం

వెంకట్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న అమిత్‌రెడ్డి

చిట్యాల, జూలై 15: ఇటీవల అకాల మరణం పొందిన జర్నలిస్టు వెంకట్‌కు గుత్తా అమిత్‌రెడ్డి రూ. 2 లక్షల అందజేశారు. సోమవారం నేరడలోని వెంకట్ నివాసానికి వెళ్లి వెంకట్ చిత్రపటం వద్ద నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. వెంకట్ పిల్లల చదువుల కోసం ఆర్థిక సాయం చేసినట్లు అమిత్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, వర్కాల గాలిబ్, సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

మొహర్రం శాంతియుతంగా జరుపుకోవాలి

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, జూలై 15 : ఈనెల 17న మొహర్రం శాంతియుతంగా జరుపుకోవాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం అలంకమిటీ, ఆర్గనైజర్స్, మతపెద్దలతో నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడారు. పట్టణంలో వాహనాదారులకు, ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ వి.శంకర్, సభ్యులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దు

గట్టుప్పల్(చండూరు): పరిమితికి మించి మద్యం ఇవ్వవద్దని డీఎస్పీ శివరాం రెడ్డి వైన్స్ షాప్ యజమానులకు సూచించారు. మునుగోడు, చండూరు, గట్టుప్పల్ మండలాల వైన్స్ దుకాణాల యజమానులతో సోమవారం చండూరు పోలీస్ స్టేషన్‌లో సమావేశం లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బెల్ట్ దుకాణాలకు మద్యం అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. బెల్ట్ షాపులు, గంజాయిని అరికట్టాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. సమావేశంలో సీఐ వెంకటయ్య, మునుగోడు, చండూరు, గట్టుప్పల్ ఎస్ఐలు సురేశ్, వెంకటేశ్వర్లు, వెంకట్ రెడ్డి ఉన్నారు.

చింతపల్లిలో వైద్య శిబిరం

వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎస్ఐ యాదయ్య

మాల్, జూలై 15: చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో హైదరాబాద్‌లోని బీఎన్‌రెడ్డిలోని నీలాద్రి, మాల్‌లోని పద్మావతి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో 450 మందికి పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎస్ఐ యాదయ్య, ఆస్పత్రి చైర్మన్ వై.రాజవర్దన్ రెడ్డి, వైద్యులు సిద్ధార్థ, ఆశ, చంద్రశేఖర్, సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

మాడ్గులపల్లి, జూలై 15: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తాసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు తవిటి సైదులు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ'డీ' నుంచి బీసీ 'ఏ 'లోకి మార్చాలని, కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ.1000 కోట్లు కేటాయించాలని, మత్స్యకారుల అభివృద్ధికి రూ.3వేల కోట్లు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మద్దె రామకృష్ణ, నాగయ్య, నాగరాజు, వంశీ, గణేశ్, శేఖర్ పాల్గొన్నారు.

బాటను పునరుద్ధరించాలని ధర్నా


ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న జేత్యాతండా గ్రామస్తులు

మిర్యాలగూడ, జూలై 15: బాటను పునరుద్ధరించాలని జేత్యతండా కాలనీవాసులు సోమవారం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ 35 ఏండ్లుగా నడుస్తున్న బాటను కొందరు అక్రమంగా మూసి వేయడంతో బీసీ కాలనీలో ఉన్న సుమారు 45 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాటను పునరుద్ధరించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పోతుగంటి కాశీ, వస్కుల సైదమ్మ, చిర్ర మల్లేశ్, నారాయణమ్మ, దేవమ్మ, రేణుక, నాగలక్ష్మి, నాగమ్మ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని పంచాయతీ కార్మికుల ఆందోళన

నల్లగొండ రూరల్, జూలై 15: పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నల్లగొండ మండల కన్వీనర్ పోలె సత్యనారాయణ మాట్లాడుతూ పల్లెల్లో పరిశుభ్రత కోసం కష్టపడుతున్న కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆరు నెలల నుంచి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలోనాయకులు ఇరిగి ఎల్లేశ్, యాదయ్య, అనిల్, రాంబాబు, నర్సింహ, శ్రీశైలం, ముత్తయ్య, జయమ్మ, నరేశ్, పరమేశ్,కాశీ మల్ల రాములు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జులై 15 : విద్యుత్ స్తంభాలు మరమ్మతుల నిమిత్తం పట్టణంలోని మంగళవారం పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ నవీద్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పట్టణంలోని దారుషాపాకాలనీ, భారత్ గ్యాస్, శంస్ నగర్, ప్రభుత్వ దవాఖాన ఏరియాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నార్కట్‌పల్లి, జూలై 15 : ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం మండలంలోని చెర్వుగట్టు వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ అంతిరెడ్డి తెలిపారు. కనగల్ వాగు నుంచి తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పేకాడుతున్న 11 మంది అరెస్ట్

నీలగిరి, జూలై 15 : నల్లగొండ టూటౌన్ పరిధిలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు నల్లగొండ టూటౌన్ ఎస్ఐ రావుల నాగరాజు తెలిపారు. పట్టణ శివారులో పేకాట ఆడుతున్న 11 మంది నుంచి రూ. 58,560 నగదు, ఐదు బైక్‌లు 11 ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా జానకీరెడ్డి

జానకీరెడ్డి

నందికొండ, జూలై 15: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా నందికొండ హిల్‌కాలనీకి చెందిన కె జానకీరెడ్డి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని అల్వాల్‌లో జరిగిన కార్యక్రమంలో టీజీయూఎఫ్ చైర్మన్ చీమ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమకారుల ఫోరం విస్తృతికి, ఉద్యమకారుల సంక్షేమానికి పాటు పడుతామన్నారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, కన్వీనర్లు జ్యోతిరెడ్డి, ఐలయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

పీఆర్టీయూటీఎస్ దేవరకొండ అధ్యక్షుడిగా లోక్యనాయక్

దేవరకొండరూరల్(దేవరకొండ), జూలై 15: పీఆర్టీయూటీఎస్ దేవరకొండ మండలాధ్యక్షుడిగా కొ ్ర లోక్యనాయక్, కార్యదర్శిగా దారం దామోదర్ ఎన్నికయ్యారు. పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన డివిజన్ నాయకులు, మండల ప్రాథమిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభ్యులు సన్మానించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పుస్తకాల బహూకరణ

రామగిరి, జూలై 15: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివిధ పోటీ, ఉద్యోగ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అవసరమైన పుస్తకాలను అందజేశారు. వీటిలో గ్రూప్ -1, నెట్, రైల్వే ఇతర పుస్తకాలున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అసిస్టెంట్ లైబ్రరియన్ కట్టానాగయ్య వెల్లడించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సిబ్బంది ఉన్నారు.

పోటీ పరీక్షల పుస్తకాలు అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నల్లగొండ కలెక్టరేట్‌లో ఫిర్యాదు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి

నీలగిరి, జూలై 15: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని తెలిపారు. సోమవారం 78 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి.

ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరణ

గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా రాష్ట్ర ఇన్నోవేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటింటా ఇన్నోవేషన్ వాల్ పోస్టర్‌ను కలెక్టర్ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో నూతన ఆవిష్కరణలను ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఆగస్టు 3లోగా నూతన అవిష్కరణలు చేసి చిత్రాలు, వీడియోలు 9100678543 నంబర్‌కు వాట్సప్ ద్వార పంపించాలన్నారు. కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు టి.పూర్ణచంద్ర, జే.శ్రీనివాస్, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డీపీఓ మురళి, జిల్లా కోఆర్డినేటర్ మాలోతు అఖిల్ ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చందంపేట : సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసీల్దార్ లక్ష్మి, ఎంపీడీఓ శ్రీనివాస్ కోరారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో ప్రజా సమస్యలపై వినతులను సమర్పించారు. కాగా దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజావాణిలో 494, చందంపేటలో 171, డిండిలో 17, చింతపల్లి 33, పీఏపల్లి 34, నేరేడుగొమ్ము 26, కొండమల్లేపల్లి 34, దేవరకొండలో 179 దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు.

మట్టిని తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నార్కట్‌పల్లి : బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం కుడి, ఎడమ కాల్వల మట్టిని అక్రమంగా నార్కట్‌పల్లికి చెందిన వడ్డెన వెంకన్న టిప్పర్లతో తరలి స్తున్నారని ఆయనపై తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ సోమవారం ప్రజావాణిలో తాసీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. మట్టిని సంరక్షించాల్సిన బాధ్యత అధికారులదేనని వినతి పత్రంలో పేర్కొన్నారు.

- చిట్యాల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 10 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ జయలక్ష్మి తెలిపారు. మున్సిపాలిటీకి సంబంధించినవి 1, రెవెన్యూకు సంబంధించి 8, మండల పరిషత్‌కు సంబంధించి -1 అని ఆమె వివరించారు.

చెర్వుగట్టులో వరుణ యాగం

చెర్వుగట్టులో వరుణ యాగం చేస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి జూలై 15 : వర్షాలు కురవాలని పంటలు పండాలని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆయంలో సకాలంలో సోమవారం ప్రధాన అర్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు వరద పాశం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బొడ్రాయికి జలాభిషేకం

కొండమల్లేపల్లిలో బొడ్రాయికి పూజలు చేస్తున్న భక్తులు

కొండమల్లేపల్లి : వర్షాలు కురవాలని మండల కేంద్రంలోని పాతఊరులో గ్రామస్తులు సోమవారం బొడ్రాయికి జలాభిషేకం నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, బోడ్డుపల్లి రామలింగం, భూతరాజు సత్తయ్య, బోడ శ్రీను, నల్లగాసు మల్లేశ్, లక్ష్మయ్య, బోడ లక్ష్మమ్మ, నల్లగాసు నర్సమ్మ పాల్గొన్నారు

కల్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

నల్లగొండ సిటీ, జూలై 15 : మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను తాసీల్దార్ పద్మ లబ్ధి దారులకు సోమవారం కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోచలమ్మాలింగయ్యగౌడ్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కు అందిస్తున్న తాసీల్దార్ పద్మ